ధ్వని పరిణామాలు

వర్ణ వికారం

వ్యాఖ్యాత

డా. రామక పాండురంగ శర్మ

ఇదీ వరుస ....

- ధ్వని పరిణామాలు

III. వర్ణవికారం


1. సమీకరణము (Assimilation)
   1) స్వరాకర్షణము (Vowel Attraction)
   2) హల్ సమీకరణము
   3) తాలవ్యీకరణము (Palatalization)
   4) నాదీకరణము (Voicing)
2. వర్ణవిభేదనము (Dissimilation)
3. సామ్యము (Analogy)
4. అనుచిత విభాగము

ధ్వని పరిణామాలు

- వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ
  ద్వౌ చాపరౌ వర్ణవికారనాశౌ ।   -నిరుక్తమ్.
- వర్ణాగమం (శ్రీ > సిరి)
- వర్ణవిపర్యయం (నవ్వులాట > నవ్వుటాల)
- ✓ వర్ణవికారం (అగ్ని > అగ్గి)
- వర్ణ నాశం (మక్క+కంకి > మక్కంకి)

వర్ణ వికారం

- ఒక పదంలో వర్ణాలు తమ ఉనికిని కోల్పోయి వేరొక వర్ణంగా మారడమే వర్ణ వికారం. ఇవి స్వరాల్లో, వ్యంజనాల్లోనూ ఉండవచ్చు.
  - సమీకరణం Assimilation – ఒకవర్ణం సమీపవర్ణసామ్యాన్ని పొందడం
  - వర్ణవిభేదనం/ విషమీకరణం Dissimilation – ఒకే వర్ణం పక్కపక్కనే రావడంవల్ల వేరొకవర్ణంగా మారడం
  - తాలవ్యీకరణం ; నాదీకరణం
  - సామ్యము, అనుచిత విభాగము మొ.


వర్ణ వికారం
సమీకరణం
వర్ణవిభేదనము
ఇతరములు
స్వర
వ్యంజన
సామ్యము
అనుచితవిభాగం
పూర్వ
పర
పూర్వ
పర
తాలవ్యీకరణం
నాదీకరణం
Teluguthesis.com

సమీకరణం Assimilation

- ఒక వర్ణం దాని సమీప వర్ణం ఉచ్చారణకు అనుగుణంగా మారితే దానిని వర్ణసమీకరణం/ Assimilation అంటారు.

1. ఒక వర్ణం తన పూర్వ వర్ణం ఉచ్చారణకు అనుకూలంగా మారితే దాన్ని పూర్వముఖ సమీకరణం Progressive Assimilation అంటారు.
2. ఒక వర్ణం తన పర వర్ణం ఉచ్చారణకు అనుకూలంగా మారితే దాన్ని పరముఖ సమీకరణం Regressive Assimilation అంటారు.

- ➢ ఒక వర్ణం పక్కవర్ణంతో పూర్తిసమానంగా మరితే దాన్ని పూర్ణ సమీకరణం Total Assimilation అంటారు.
- ➢ ఒక వర్ణం పక్కవర్ణంతో కొంతమేరకే సమానంగా మరితే దాన్ని పాక్షిక సమీకరణం Partial Assimilation అంటారు.

స్వరాకర్షణ Vowel attraction

- ✓ పూర్వమందున్న స్వరానికి అనుగుణంగా తర్వాత ఉన్న స్వరము మరిన దాన్ని పూర్వముఖ స్వరాకర్షణ / స్వరపూర్వముఖ సమీకరణం అంటారు
- ➢ తె. కవి + కు > తె. కవికి (పూర్వముఖ స్వరాకర్షణ) (స్వర పూర్వముఖ సమీకరణం)
- ➢ తె. రవి + ను > తె. రవిని (పూర్వముఖ స్వరాకర్షణ) (స్వర పూర్వముఖ సమీకరణం)
- ➢ తె. కవి+ ను > తె. కవిని(పూర్వముఖ స్వరాకర్షణ) (స్వర పూర్వముఖ సమీకరణం)
- ➢ తె. కవి +వు > తె. కవివి (పూర్వముఖ స్వరాకర్షణ) (స్వర పూర్వముఖ సమీకరణం)

- ✓ ఆ మార్పు పరస్వరానికి అనుగుణంగా పూర్వస్వరం మారితే అది పరముఖ స్వరాకర్షణ / స్వర పరముఖ సమీకరణం.
- ➢ తె. కవి+లు > తె. కవులు (పరముఖ స్వరాకర్షణ) (స్వర పరముఖ సమీకరణం)
- ➢ తె. ములికి+లు > తె. ములుకులు (పరముఖ స్వరాకర్షణ) (స్వర పరముఖ సమీకరణం)
- ➢ తె. కలుగు + ఇ > తె. కలిగి (పరముఖ స్వరాకర్షణ) (స్వర పరముఖ సమీకరణం)

హల్ సమీకరణం

- సం. విప్లవః > ప్రా. విప్పఓ (హల్ పూర్వముఖ సమీకరణం)
- సం. పక్వం > ప్రా. పక్కం (హల్ పూర్వముఖ సమీకరణం)
- సం. నగ్నః > ప్రా. నగ్గో (హల్ పూర్వముఖ సమీకరణం)
- సం. రక్తః > ప్రా. రగ్గో (హల్ పూర్వముఖ (పాక్షిక) సమీకరణం)
- సం. అగ్నిః > తె. అగ్గి (హల్ పరముఖ సమీకరణం)
- సం. భక్తిః > తె. బత్తి (హల్ పరముఖ సమీకరణం)
- సం. కర్తరీ > తె. కత్తెర (హల్ పరముఖ సమీకరణం)

తాలవ్యీకరణం Palatalization

- ✓ మూలద్రావిడంలోని అగ్రాచ్చుల ముందు 'క'కారము తెలుగులో చకారం(తాలవ్యం)గా మారుతుంది. కాబట్టి దాన్ని తాలవ్యీకరణం అంటారు.

(తెలుగులో – ఇ,ఈ,ఎ,ఏ లు అగ్రాచ్చులు Front vowels; ఉ,ఊ,ఒ,ఓ లు పశ్చిమాచ్చులు Back vowels; అ,ఆ లు కేంద్రాచ్చులు Central Vowels)

- ➢ త. కిళి > తె. చిలుక
- ➢ క. కీము > తె. చీము
- ➢ త. కెయి > తె. చెయి
- ➢ క. కెడు > తె. చెడు

- ఇవి పాక్షిక సమీకరణానికి ఉదాహరణలు

నాదీకరణము Voicing

- తె. కడచు > తె. గడచు (నాదీకరణం)
- తె. కడప > తె. గడప (నాదీకరణం)
- తె. చీరాడు > తె. జీరాడు (నాదీకరణం)
- సం. తటాకః > తె. తడాకము (నాదీకరణం)
- తె. బ్రతుకు > తె. బ్రదుకు (నాదీకరణం)
- తె. తూరు > తె. దూరు (నాదీకరణం)

- ఈ పదాల్లో శ్వాస వర్ణాలు (క చ ట త ప) తర్వాతి అచ్చుతో (అచ్చులన్నీ నాదాలు) సమానంగా, నాదాలు(గ జ డ ద బ) గా మారాయి. వీనినే నాదీకరణం voicing అంటారు.

ఇవి అన్ని పాక్షికంగా సమీకరించాయి. కాబట్టి, పాక్షిక సమీకరణాలు.

వర్ణ విభేదనము – Dissimilation

- ఒక మాటలో ఒకే వర్ణం పక్క పక్కనే రెండు చోట్లఉన్నప్పుడు ఒక వర్ణం వేరొక వర్ణంగా మారడం వర్ణవిభేదనము Dissimilation.
  - సం. ధ + ధా + తి > దధాతి
  - సం. భ + బా + ర > బభార
  - తె. బొమ్మలు + ఇల్లు -> బొమ్మలిల్లు > బొమ్మరిల్లు
  - తె. బాల + లు > బాలురు
  - తె. తెచ్చు + ఇంచు > తెప్పించు
  - తె. పిలుచు+ఇంచు > పిలిపించు

సామ్యము Analogy

సరైన రూపాలు

- ఏ,వ. పల్లు (దంతం)
  బ. వ. పండ్లు
- ఏ.వ. కల్లు (రాయి)
  బ. వ. కండ్లు
- ఏ.వ. కన్ను
  బ.వ. కన్నులు / కనులు

- సామ్యము / లోకవ్యవహారము

- కన్ను -> పన్ను (Tax)
- పండ్లు-> కండ్లు (రాళ్ళు)

అనుచిత విభాగము Wrong Splitting

- ★కిళికకళ్ > తె. చిలుకలు
- ★కళ్ > తె. లు   ఏ.వ. చిలుక, ఎలుక
- తిన్నగాన్ + ఎగసెను > తిన్నగానెగసెను – నెగసెను
- (వేంకటాచలం) అచలం > చలం
- ఆచారి > చారి

ఇంత వరకూ ....

- ధ్వని పరిణామాలు
- వర్ణవికారం
  - సమీకరణము
    - స్వరాకరణము
    - హల్ సమీకరణము
    - తాలవ్యీకరణము
    - నాదీకరణము
  - వర్ణవిభేదనము
  - సామ్యము
  - అనుచిత విభాగము

ధన్యవాదాలతో ....

డా. రామక పాండురంగ శర్మ

ఇది

Academy.TeluguThesis.com

వారి సమర్పణ